## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 78 మంగళవారం, జూన్ 18, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8




## జమ్మూ కశ్మీర్ ఎన్నికల ఇన్‌ఛార్జిగా కిషన్ రెడ్డి

**త్వరలో జమ్మూకశ్మీర్, హరియాణా, మహారాష్ట్ర, ఝూరండ్‌లలో ఎన్నికలు**

**ఈ నాలుగు రాష్ట్రాలకు ఎన్నికల బీజేపీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం**

**హరియాణాకు ఇన్‌ఛార్జ్‌లుగా ధర్మేంద్ర ప్రధాన్, బిప్లవ్ దేవ్**

**మహారాష్ట్ర బాధ్యతలు భూపేంద్ర యాదవ్, అశ్వినీ వైష్ణవ్‌లకు**

త్వరలో ఎన్నికలు జరగనున్న జమ్మూకశ్మీర్, హరియాణా, మహారాష్ట్ర, ఝూర?ండ్‌లకు బీజేపీ ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. దీనిలో భాగంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి జమ్మూకశ్మీర్ బాధ్యతలు అప్పగించింది. అలాగే హరియాణాకు ఇన్‌ఛార్జ్‌లుగా ధర్మేంద్ర ప్రధాన్, బిప్లవ్ దేవ్‌లను నియమించింది. మహారాష్ట్ర బాధ్యతలు భూపేంద్ర యాదవ్, అశ్వినీ వైష్ణవ్‌కు అప్పగించడం జరిగింది. ఇక శివరాజ్ సింగ్ చౌహాన్, హిమంత బిశ్వశర్మలను ఝూర?ండ్ ఇన్‌ఛార్జ్‌లుగా నియమిస్తున్నట్లు ప్రకటించింది.

# పోలవరం పూర్తికి మరో నాలుగేళ్లు!

**దయాఫ్రం వాల్ కొత్తది కట్టాలి.. 990 కోట్లు ఖర్చు**

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో అధికారుల వెల్లడి**

**పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటన**

**కీలక కట్టడాల స్థితిగతులపై ఆవేదన**

**సమీక్షలో అధికారులపై ఆగ్రహం**

**మరోసారి పూర్తిస్థాయి సమీక్ష చేస్తా: సీఎం**



అమరావతి, జూన్ 17 : రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తూ వచ్చిందని.. కానీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, అధికారులు కూడబలుక్కుని ప్రాజెక్టులోని కీలకమైన నిర్మాణాలు కూల్చేశారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. జరిగిన నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. ప్రాజెక్టు విధ్వంసం ఏ స్థాయిలో ఉందో ప్రజల ముందుంచి వారి అభిప్రాయం ప్రకారం ఏం చేయాలో నిర్ణయిస్తామని స్పష్టంచేశారు. సోమవారం ఆయన ప్రాజెక్టు వద్ద క్షేత్ర స్థాయిలో పర్యటించారు. నిర్మాణ పనులన్నిటి వద్దా ఆగి ఎక్కడెక్కడ ఏయే లోపాలు జరిగాయి.. గడిచిన ఐదేళ్లుగా జరిగిన నష్టం, దుర్వినియోగమైన ప్రజా ధనం తదితరాలన్నిటినీ గంటన్నరకు పైగా క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారులను ఆరా తీశారు. కీలక కట్టడాలైన డయాఫ్రం వాల్ దెబ్బతినడం.. ఎగువ , దిగువ కాఫర్ డ్యాంలలో సీపేజీ, గైడ్‌బండ్ కుంగిపోవడం.. ప్రాజెక్టు క్షేత్రంలో ఎక్కడ చూసినా పెద్ద పెద్ద గుంతలు కనిపించడంతో సీఎం చలించిపోయారు. అనంతరం జల వనరుల శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఈఎన్‌సీ) సి.నారాయణరెడ్డి, చీఫ్ ఇంజనీర్ నరసింహమూర్తి, మాజీ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు తదితరులతో తొలి సమీక్ష నిర్వహించారు. మంత్రులు నిమ్మల రామానాయుడు (జలవనరులు), కొలుసు పార్థసారథి (గృహనిర్మాణం), కందుల లక్ష్మీదుర్గేశ్ (పర్యాటకం), పలువురు టీడీపీ ఎమ్మెల్యేలు, ఏలూరు కలెక్టర్ వెంకటేశ్ కూడా పాల్గొన్నారు. 30 నిమిషాలపాటు సాగిన సమీక్షలో పోలవరం దుస్థితిపై చంద్రబాబు తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. కేంద్రం సంపూర్ణంగా సహకరించినా ప్రాజెక్టును ధ్వంసం చేశారని ఆయన అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టుపై నిరంతరం సమీక్షిస్తూ.. సమస్యలను అధిగమించి ఒక కొలిక్కి తీసుకొచ్చానని.. ఇప్పుడు ప్రాజెక్టును చూస్తుంటే ఎక్కడ నుంచి మొదలుపెట్టాలో కూడా అర్థం కావడం లేదని.. పూర్తిగా నాశనం చేశారని ధ్వజమెత్తారు.



## 28 మంది ఐపీఎస్‌ల బదిలీ..

**ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా రితిరాజ్**

**సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు హర్షవర్ధన్**

**సీఐడీకి విశ్వజిత్.. ఐదుగురికి పోస్టింగ్ నిల్**

**డీజీపీ ఆఫీసులో రిపోర్టుకు ఆదేశం**

**త్వరలో రెండో దశ.. కీలక బదిలీలు అప్పుడే!**

హైదరాబాద్, జూన్ 17 : రాష్ట్ర వ్యాప్తంగా 28 మంది ఐపీఎసలు బదిలీ అయ్యారు. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో పలువురు నాన్ కేడర్ ఎస్పీలు కూడా ఉన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీగా ఉన్న రితిరాజ్ అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) జాయింట్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. మంచిర్యాల డీసీపీగా ఉన్న అశోక్ కుమార్‌ను జగిత్యాల ఎస్పీగా.. అక్కడున్న సన్‌ప్రీత్ సింగ్‌ను ప్రభుత్వం సూర్యాపేట ఎస్పీగా నియమించారు. హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా ఉన్న సుబ్బారాయుడితోపాటు మరో నలుగురికి ఎలాంటి పోస్టింగ్ ఇవ్వలేదు. పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్న పాటిల్ సంగ్రామ్‌సింగ్ గణాపాత్రో, పి.సాయిచైతన్యకు తాజా బదిలీల్లో పోస్టింగ్‌లు లభించాయి. కొంత మంది ఎస్పీలు, డీసీపీల పనితీరు, వారిపై వచ్చిన ఆరోపణలను తాజా బదిలీల్లో పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎస్పీ ర్యాంక్ అధికారుల్ని బదిలీ చేసిన ప్రభుత్వం రెండో దశలో డీఐజీ.. ఆపై స్థాయి అధికారులను బదిలీ చేయనుంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు త్వరలోనే వెలువడనున్నాయి. రెండో దశ బదిలీల్లో కీలక అధికారుల మార్పు ఉండే అవకాశం ఉన్నట్లు పోలీసు వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.



## హత్యాచార నిందితులను విడిచిపెట్టం..

మరిపెడ రూరల్, జూన్ 17: హైదరాబాద్ మియాపూర్‌లోని ఏటిగడ్డతండాలో ఇటీవల హత్యాచారానికి గురైన గిరిజన బాలిక (12) కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క హామీనిచ్చారు. నిందితులు ఎవ్వరినీ వదిలిపెట్టబోమని.. కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బాలిక సొంతూరు లక్ష్మాతండాకు వెళ్లిన సీతక్క.. బాలిక తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. వారికి నిత్యావసర సరుకులు, రూ.75 వేల నగదును సాయంగా అందించారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం



హైదరాబాద్: రాజధాని హైదరాబాద్ నగరంలో సోమవారం(జూన్17) పలు ప్రాంతాల్లో వర్షం దంచి కొట్టింది. మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశంలో మబ్బులు కమ్మి భారీ వర్షం కురిసింది. అమీర్‌పేట, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఖైరతాబాద్, సెక్రటేరియట్, లక్డీకాపూల్ మాదాపూర్, గచ్చిబౌలి ఏరియాల్లో వర్షం పడింది. వర్షం కారణంగా పలు పలు ప్రాంతాల్లో నీరు నిలిచి ట్రాఫిక్ నిలిచిపోయింది. ఒక్కసారిగా కురిసిరన కుండపోత వర్షంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.

# ఒకటో తేదీన జీతాలిచ్చారా?.. ఆశా వర్కర్ల ధర్నా ఎందుకు?: హరీష్



తెలంగాణభవన్: తెలంగాణలో ఉద్యోగ నియామకాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు మాజీ మంత్రి హరీశ్ రావు. నిరుద్యోగుల డిమాండ్లు నెరవేర్చకపోతే త్వరలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాగా, తెలంగాణభవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ గ్రూప్స్ ఉద్యోగాలు పెంచాలని అడిగింది. మరి ఇప్పుడు ఎందుకు పోస్టులు పెంచడం లేదు. అసెంబ్లీలో భట్టి విక్రమార్క చెప్పిన మాటలు ఏమయ్యాయి. ఉద్యోగాల విషయంలో నిరుద్యోగులకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. నిరుద్యోగులకు అన్యాయం చేయకండి. ప్రభుత్వం భేషజాలకు పోకుండా వారికి న్యాయం చేయాలి. గ్రూప్1, గ్రూప్-2 నిరుద్యోగ యువత మమ్మల్ని కలిశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు వారిని రెచ్చగొట్టి తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ప్రజాభవన్ వద్దకు వెళ్ళి చిన్నారెడ్డి కాళ్ళు పట్టుకున్నా కనికరించటం లేదని ఆవేదన చెందుతున్నారు. నిరుద్యోగులకు అన్యాయం చేయకండి, ప్రభుత్వం భేషజాలకు పోకుండా వారికి న్యాయం చేయాలి. గ్రూప్స్ పరీక్షల్లో 1:50 ఇస్తామంటే 1:100 ఉద్యోగాలు బడుగు బలహీనవర్గాలకు ఇవ్వాలని అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తాము ఇస్తామని భట్టి చెప్పారు. కానీ, ఇప్పుడు ఇవ్వటం లేదు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని అన్నారు. ఆరు నెలలు అయిన జాబ్ క్యాలెండర్ ఎందుకు ఇవ్వటం లేదు. మీ మాటలు గడప దాటడం లేదు. రాష్ట్రంలో మెగా డీఎస్సీతో 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని అన్నారు. కానీ, 11వేలకే పరిమితం ఎందుకు చేస్తున్నారు.



## వయనాడ్‌ను వదులుకున్న రాహుల్.. ఉపఎన్నికల బరిలో ప్రియాంక

న్యూఢిల్లీ: వయనాడ్ , రాయబరేలి లోక్‌సభ స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు నియోజకవర్గాల్లో ఒక సీటును వదులుకోవాల్సి రావడంతో తమ ఫ్యామిలీ నియోజకవర్గంగా భావించే రాయబరేలిని రాహుల్ ఎంచుకున్నారు. వయనాడ్ సీటును వదులుకున్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో సోమవారం సాయంత్రం జరిగిన సమావేశంలో ఈ కీల నిర్ణయం తీసుకున్నారు. వయనాడ్ నియోజకవర్గాన్ని రాహుల్ ఖాళీ చేయడంతో అక్కడ జరిగే ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా రాహుల్ సోదరి ప్రియాంక గాంధీ వాద్రాని పోటీలోకి దింపాలని కూడా పార్టీ అగ్రనేతలు నిర్ణయం తీసుకున్నారు. దీంతో ప్రియాంక గాంధీ ఎన్నికల రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ఇదే మొదటిసారి కానుంది. ఖర్గే నివాసంలో జరిగిన సమావేశంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు.

# బీసీల హక్కుల సాధన కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమే

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కని సంజయ్ కుమార్.**



జన సముద్రం న్యూస్ జూన్17: హుజురాబాద్‌జి సోమవారం రోజు హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, బీసీ రాజకీయ పోరాట సమితి అసెంబ్లీ అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ అధ్వర్యంలో నూతనంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన జక్కని సంజయ్ కుమార్ గారికి సన్మానసభ జరిగింది.. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం ఎంతటి పోరాటానికైన సిద్ధమేనని, గత 77 సంవత్సరాల నుండి బీసీలకు సరియైన గుర్తింపు, రాజ్యాధికారం దక్కడం లేదని ఆయన ఆవేదన వెల్లిబుచ్చారు. ఇకనుండి గ్రామ గ్రామాన బీసీలను కలుస్తూ సంఘటిత పరుస్తూ బీసీలను రాజ్యాధికార దిశగా కార్యముకులను చేయడమే తన ముందున్న ప్రధాన కర్తవ్యమని తెలిపారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని, బీసీలను ఓటు బ్యాంకుగా చూసే విధానం పోవాలని ఆయన ఆకాంక్షించారు. ఇకముందు బీసీలకు ఇలాంటి సమస్యలున్న బీసీలను సంఘటితం చేస్తూ బీసీల పక్షాన పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజకీయ పోరాట సమితి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా కూరపాటి రామచంద్రం, మండల ప్రధాన కార్యదర్శిగా కోమటి శ్రీనివాస్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజకీయ పోరాట సమితి హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్, వీణవంక మండల అధ్యక్షులు వడ్డేపల్లి రాజగోపాల్, యువజన విభాగం రాష్ట్ర నాయకులు బోయినపల్లి సాయిచంద్, బీసీ నాయకులు సంగెం సత్యనారాయణ. శ్రవణ్, సాయి, వీరబోయిన వేణు, న్యాలి కుమార్, పల్లెబోయిన రాజు కుమార్, రాజకోమురయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

# వేంకటేశ్వరస్వామి కళ్యాణం ను కన్నుల పండుగ జరిపించిన.... ఎమ్మెల్యే మందుల శామ్యూల్



తుంగతుర్తి జోన్ 17 జన సముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం దేవుని గుట్ట తండాలో గోవింద నామస్మరణతో దేవుని గుట్ట తండా మార్మోగింది. మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి మహా క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ శ్రీదేవి..భూదేవి సతీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి విశేష కళ్యాణం సోమవారం కన్నుల పండుగ గా జరిగింది. మహాక్షేత్రం షష్టమ వార్షికోత్సవాల్లో భాగంగా ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దేవదేవుని విశేష కల్యాణాన్ని గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నిర్వహించిన కళ్యాణోత్సవంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు ఈ మేరకు వెంపటి గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు పీటల మీద కూర్చొని శ్రీనివాసుని కల్యాణాన్ని జరిపించారు. వేద పండితులు మంత్రోచ్ఛారణతో పాటు కళ్యాణం విశిష్టతను, దాని వల్ల కలిగే మంచిని అర్థాలతో సహా వివరించారు. శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం నిర్వహణకు మహాక్షేత్రాన్ని రకరకాల పుష్పాలతో అలంకరించారు. శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణానికి ముందు దేవతామూర్తులకు వేదపండితులు చక్రస్నానం జరిపించారు. ఉదయం నిత్య అర్చన, తోమాల సేవ అనంతరం ఉత్సవ మూర్తులను స్నపన మండపం వద్దకు తోడ్కొని వచ్చి పాలు, పెరుగు, తేనే, సుగంధ ద్రవ్యాలతో, అభిషేకం, చూర్ణ, గంధోత్సవం నిర్వహించి ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలో ఉన్న కోనేటిలో చక్రస్నానం జరిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ... నాకు అఖండ విజయాన్ని అందించిన ఈ నియోజకవర్గ ప్రజలను, దేవుని గుట్ట తండా ప్రజానీకాన్ని ఆ దేవుడు చల్లగా చూడాలని ప్రార్థించినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామం నుండి ఈ గుట్ట పైకి భక్తుల రవాణా సౌకర్యార్థం రోడ్డును, విద్యుత్ సౌకర్యాన్ని మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని కోనేరును పరిశీలించిన ఎమ్మెల్యే ఇక్కడి విశిష్టతను ఎండోమెంట్ అధికారులకు వివరించి తగిన సౌకర్యాలు కల్పించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో.... గ్రామ అధ్యక్షులు గుగులోతు కాలు, గుగులోతు భాస్కర్, జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, దాయం ఝాన్సీ రాజిరెడ్డి,సుంకరి జనార్ధన్, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ అధ్యక్షులు తప్పట్ల శంకర్, వివిధ గ్రామాల నాయకులు, దేవుని గుట్ట తండా గ్రామస్తులు, మండల నాయకులు, ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల సాధన కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమే.

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కని సంజయ్ కుమార్.**

**నూతనంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన జక్కని సంజయ్ కుమార్ కు సన్మానసభ జరిగింది..**



జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 17:ఈ రోజు హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, బీసీ రాజకీయ పోరాట సమితి అసెంబ్లీ అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ అధ్వర్యంలో నూతనంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన జక్కని సంజయ్ కుమార్ , కు సన్మానసభ జరిగింది.. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కని సంజయ్ కుమార్ ఆయన మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం ఎంతటి పోరాటానికైన సిద్ధమేనని, గత 77 సంవత్సరాల నుండి బీసీలకు సరియైన గుర్తింపు, రాజ్యాధికారం దక్కడం లేదని ఆయన ఆవేదన వెల్లిబుచ్చారు, ఇకనుండి గ్రామ గ్రామాన బీసీలను కలుస్తూ సంఘటిత పరుస్తూ బీసీలను రాజ్యాధికార దిశగా కార్యముకులను చేయడమే తన ముందున్న ప్రధాన కర్తవ్యమని తెలిపారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని, బీసీలను ఓటు బ్యాంకుగా చూసే విధానం పోవాలని ఆయన ఆకాంక్షించారు. ఇకముందు బీసీలకు ఇలాంటి సమస్యలున్న బీసీలను సంఘటితం చేస్తూ బీసీల పక్షాన పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజకీయ పోరాట సమితి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా కూరపాటి రామచంద్రం, మండల ప్రధాన కార్యదర్శిగా కోమటి శ్రీనివాస్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజకీయ పోరాట సమితి హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్, వీణవంక మండల అధ్యక్షులు వడ్డేపల్లి రాజగోపాల్, యువజన విభాగం రాష్ట్ర నాయకులు బోయినపల్లి సాయిచంద్, బీసీ నాయకులు సంగెం సత్యనారాయణ. శ్రవణ్, సాయి, వీరబోయిన వేణు, న్యాలి కుమార్, పల్లెబోయిన రాజు కుమార్, రాజకోమురయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా హరిహర క్షేత్రంలో స్వామివారి వేడుకలు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్

చింతపల్లి జూన్ 17 ( జనసముద్రం న్యూస్ )చింతపల్లిమండలంలోని వింజమూరు గ్రామ శివారులో శ్రీ కలియుగ హరిహర క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని,వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, వైస్ ఎంపిపి యాది గౌడ్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ రెడ్డి,మాజీ జడ్పిటిసిహరి నాయక్,మండల ప్రజా ప్రతినిధులు,మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సాయం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.17,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలోని రంగాపురానికి చెందిన కావాలి ప్రవీణ్ కి అనారోగ్య%శీ%తో బాధపడుతున్న విషయం తెలిసి తన తోటి (ఎస్ ఎస్ సి 2011-2012) మిత్రులు అతని ఆరోగ్యం ఖర్చు కోసం 30,000/- రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుశంగుల మురళీ, టి.రాజు,ఎండి జహంగీర్,మనోజ్, రాజేష్, ఉదయ్, వణేష్,రమేష్,వెంకటేష్,శివశంకర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## త్యాగానికి నిరతి గా బక్రీద్ పండుగ. మహ్మద్ అఫ్జల్ ఖాన్.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 17: ప్రతినిధి
సోమవారం శామీర్ పేట్ ఈద్గా లో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు అలయ్ బలయ్ చేసి ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఉద్యమ కారులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు ఇబ్రాహీం అలైహి స్సలామ్ అల్లా ఆదేశానుసారం తన కుమారుడు ఇస్మాయిల్ ను బలి ఇవ్వడానికి సిద్ధం కావటం జరుగుతుంది. కుమారుడు అని కూడా చూడకుండా అల్లా ఆదేశానుసారం తాను చెసే త్యాగానికి నిరతి గా బక్రీద్ పండుగను ఈదుల్ అధా చేసుకోవటం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో ప్రతి పండుగ ను అందరు కలిసి మెలిసి సోధర భావం తో చేసుకోవటం జరుగుతుందని అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు అన్నారు. ప్రార్థనల్లో అఫ్జల్ ఖాన్ తో పాటు జామా మసీదు సదర్ మహ్మద్ యూసఫ్, హజ్ కమిటీ మెంబర్ ముజీబుద్దీన్, షఫీయోద్దీన్,సమీయోద్దీన్ ,మతీన్, చాంద్ పాషా, నజమ్, మహబూబ్ జానీ, ఉమ్మర్, నాసర్ అలీ,అరాఫత్ ,ఆజం,మహ్మద్ ఇర్ఫాన్,మహ్మద్ నిసార్అహ్మద్ ఖాన్, ఇస్మాయిల్ ఖాన్, మహ్మద్ ఫారూఖ్, అజ్మత్, ఉబేద్, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## అంతక్రియలో పాల్గొని ఆర్థిక సహాయం అందించిన మెట్టు శ్రీనివాస్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామంలో పొగాకు బాలయ్య సతీమణి పొగాకు సుధారాణి అంతక్రియలో పాల్గొని ఆర్థిక సహాయం అందించిన బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మెట్టు మోహన్ రెడ్డి,నాయకులు ఆమిదాల పాండు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సరస్వతీ శిశు మందిర్

## జమ్మికుంటలో ఘనంగా సరస్వతి హెూమం

జమ్మికుంట జన సముద్రం న్యూస్ జూన్17: సోమవారం రోజున విద్యా సంవత్సర ప్రారంభం సందర్భంగా ఎలుబాక వరప్రసాద్ అయ్యగారు ఆధ్వర్యంలో ఘనంగా సరస్వతి హెూమము మరియు వాహనాల పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యాపీఠం జిల్లా కార్యదర్శి శ్రీ తేళ్ళ రాజమౌళి గారు,పాఠశాల సమితి కార్యదర్శి శ్రీ ఆకుల రాజేందర్ గారు, ప్రబంధకారిని అధ్యక్షులు శ్రీ శీలం శ్రీనివాస్ గారు, కార్యదర్శి దాసరి రవీందర్ గారు, డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు, శ్రీమన్నారాయణ గారు, శ్రీ విద్యారణ ఆవాసం గురుకుల విద్యాలయం ప్రధానచారి పోల్సాని సుధాకర్ రావు గారు, బచ్చు శివకుమార్ గారు, శ్రీ దొంతుల రాజకుమార్ గారు, శ్రీమతి గర్రెపల్లి నిరుపారాణి గారు, శ్రీ బాదం రమేష్ గారు,శ్రీ కొదురుపాక హరిప్రసాద్ గారు, పేరెంట్స్ మరియు పాఠశాల ఆచార్య బృందము మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ గుడికందుల సుదర్శన్ గారు తెలిపినారు.

## గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం మంత్రి పొన్నం ప్రభాకర్.



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ జూన్ 17: హుస్నాబాద్ నియోజకవర్గం, ఎల్కతుర్తి మండలం ,కోతుల నడుమ గ్రామంలో నెలకొన్న సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ కి చెప్పడం జరిగింది,మిషన్ భగీరథ త్రాగు నీరు కోతులనడుమ గ్రామానికి ఇంతవరకు రాలేదు బిఆర్ఎస్ పార్టీ నల్లాలు బిగించడం తప్ప ఎలాంటి త్రాగునీరు అందించలేక పోయారు, దళితవాడలకు సీసీ రోడ్డు కావాలని,సరిఅయిన మురికి కాలువలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కావున దళితవాడలకు వెంటనే మురికి కాలువలు కట్టాలి,ఉన్న మురికి కాలువల నీరు బయటకు పోయే దారిలేక భరించలేని దుర్గంధ వాసనతో కూడినటువంటి సమస్యలని దళిత వాడ ప్రజలు ఎదుర్కుంటున్నారని రానున్న వర్షకాలం దృశ్య ఇంకుడు గుంతలపై అవగాహనా కల్పించి నీటి నిలువలు తగ్గించి భయంకరమైన రోగాల బారిన ప్రజలు పడకుండా గ్రామపంచాయితీ బాధ్యత తీసుకోవాలి అన్నారు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ యూత్ నియోజకవర్గ నాయకులు ఎర్రోళ్ల చైతన్య.హుస్నాబాద్ లోని మంత్రి క్యాంప్ ఆఫీసులో కోతులనడుమ గ్రామంలోని సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి పరిష్కారం చేస్తానని తెలపడం అయినది.మా గ్రామానికి పైప్ లైన్ మంజూరు చేసినందుకు.మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడమైనది.







## ఘనంగా బక్రీద్ పండుగ ను

## పురస్కరించుకొని ఈద్ గా వద్ద ముస్లిం సోదరుల ప్రార్థనలు

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 17 జన సముద్రం న్యూస్‌సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో భక్తి విశ్వాసాలు త్యాగానికి ప్రత్యేకంగా జరుపుకునే బక్రీద్ పండగ ను సోమవారం ముస్లిం సోదరులు ఈద్ గా వద్ద ప్రార్థనలు చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ప్రజలు ఈద్గా వద్దకు ముస్లిం సోదరులు వచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువు మౌలానా అబ్దుల్ ఆహాద్ బక్రీదు ప్రాముఖ్యతను వివరించారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకోవడం జరిగింది. ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండగాని రాములు గౌడ్ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో.......తుంగతుర్తి సదర్ ఉస్మాన్, అన్వర్, దస్తగీర్, నజీర్ , అలీ సాబ్, రఫిక్ ,భాష, అమీర్, ఎలక్ట్రికల్ యాకూబ్, తదితరులు పాల్గొన్నారు

# మండుతున్న కూరగాయల ధరలు

జనసముద్రం న్యూస్ 17జూన్ 2024 మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రం లో ప్రతి సోమవారం నిర్వహించే సంత లో ఈ వారం కూరగాయల రేట్లు సామాన్యులు కొనలేని పరిస్తికి లో ఆకాశాన్ని అంటాయి టమాటా కేజీ 80 నుంచి 90 బుడం కాయ కేజీ 80 బెండకాయ కేజీ 60 దొండకాయ కేజీ 60 మిర్చి కేజీ 70 వంకాయ కేజీ 60 లు గా ఉన్నాయని వినియోగదారులు కొనే పరిస్థితి లేకుండా పోయిందని ఈ వారం సంత లో కూరగాయలు కొన్న ప్రతి ఒక్కరూ మండుతున్న రేట్ల తో ఎలా కొనాలని అంటున్నారు

# ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి జూన్ 17: జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినంజూన్ 17న జమ్మికుంటలో సన్నాహక సమావేశంముఖ్యఅతిథిగా మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్వివిధ ప్రాంతాల నుంచి హాజరైన ప్రముఖ కళాకారులు, కవులు మాదిగల చైతన్యం కోసం, ఏబిసిడి వర్గీకరణ కోసం 1994 లో ఆవిర్భవించిన దండోరా (ఎమ్మార్పీఎస్) ఆవిర్భవించి, 30 ఏళ్లు వస్తున్న సందర్భంగా జూలై 7న వరంగల్లో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.వచ్చేనెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సన్నాహక జమ్మికుంట లోని ఒక ప్రైవేట్ గెస్ట్ హౌస్ లో నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశం జరిగేపార్టీలకు అతీతంగా, మాదిగల ఆత్మగౌరవం కోసం మాదిగలు మరియు మాదిగ ఉపకులాలు ఆవిర్భావ వేడుకలకు సమాయత్తం కావాలని అన్నారు. ఈ చారిత్రాత్మక సందర్భంగా విడుదల చేస్తున్న పాటలకు, పుస్తకాల ముద్రణకు తనవంతుగా సహకారం అందిస్తానని అన్నారు. ఏబిసిడి వర్గీకరణ అంశంలో మందకృష్ణన్న చేసిన త్యాగం మరువలేనిదని అన్నారు. పార్టీలకతీతంగా మాదిగలు, మాదిగ ఉప కులాలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘం సీనియర్ నాయకుడు నలిగంటి శరత్ మాట్లాడుతూ మాదిగ జాతికి మనందరం వారసులం కనుక ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొనాలని ఆహ్వానం పలికారు. కవిత్వం, పాటలు, వ్యాసాలు



సమీకరించి పుస్తక రూపంలో అందించబోతున్నామని అన్నారు. రచయితలు తమ రచనలు ఈనెల 25 లోగా పంపించాలని కోరారు. సీనియర్ కళాకారుడు రామంచ భరత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ కవులు, కళాకారులు ముక్కెర సంపత్ కుమార్, డా. కట్కూరి మహేందర్, అశోక్ మోరే, గిద్దె రాంనర్సయ్య, అంబాల మధునయ్య, గోల్కొండ బుచ్చన్న, పుల్లూరు సమ్మయ్య (సమర్), జూపాక శివ, కన్నూరి ఆనంద్, కేతపాక ప్రసాద్, సీనియర్ దళిత సంఘాల నాయకుడు ఇమ్మడి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## బిసి కుల వృత్తుల లక్ష రూపాయల లోన్లు ఏమయ్యాయో చెప్పండి

## కౌశిక్ రెడ్డి: ఇల్లంతకుంట దేవస్థాన మాజీ చైర్మన్ దేశీని కోటి.

జమ్మికుంట జన సముద్రం న్యూస్ జూన్ 17: జమ్మికుంట వినాయక గార్డెన్ లో విలేకరుల సమావేశంలో దేశినికోటి మాట్లాడుతూ.. హుజురాబాద్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే ఎలక్షన్ల ముందు కులవృత్తుల వారికి బీసీ లోన్లు లక్ష రూపాయల కోసమై ఈ ప్రాంత బీసీ కులం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకొని తాసిల్దారు ఆఫీస్ చుట్టూ తిరిగి వాళ్ల పనులు మానేసి బీసీ సర్టిఫికెట్ల కోసం తిరిగి రెండు మూడు వేల రూపాయల ఖర్చు పెట్టుకుని బీసీ సర్టిఫికేట్ తీసుకొని బీసీ లోన్ ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కౌశిక్ రెడ్డి గారు చాలామందికి ఎలక్షన్లో ముందు అందరికీ బీసీ లోన్లు మంజూరు అయ్యాయి చెక్కులు వచ్చాయి నా వద్దే ఉన్నాయని కౌశిక్ రెడ్డి గారు చెప్పడం జరిగింది. బీసీ లోన్లు ఎంతమందికి వచ్చాయి ఏ గ్రామానికి ఎన్ని చెక్కులు పంచారు చెప్పాలని మా బీసీ లోన్లు మొత్తం ఏం చేశారు బహిరంగపరచాలని కౌశిక్ రెడ్డి గారిని కోరడం జరిగింది. హుజరాబాద్ నియోజకవర్గం లో బీసీ బిడ్డలందరూ ఏ గ్రామానికి ఎన్ని బీసీ లోను మంజూరు అయ్యాయో కౌశిక్ రెడ్డి గారిని అడగండి అని పిలుపునిచ్చారు.

# పదోన్నతులలో ఎస్జిటి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కోరిన ఎస్ జి టి ఫోరం

## శిరందాసు రామదాసు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్: 17 నేడు జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులలో ఎస్జిటీ ఉపాధ్యాయులకు తగిన న్యాయం చేయాలని కోరుతూ,జరుగుతున్న ఉపాధ్యాయ పదోన్నతులలో గతంలో ప్రకటించినట్లు ఎస్జిటిలకు పదివేల పీఎస్ హెచ్ఎం పోస్టులు ప్రకటించి పదోన్నతులు కల్పించాలి. కామన్ సీనియారిటీ ప్రకారం పండిత, పిఈటీ పదోన్నతుల్లో ఎస్జీటీ లకు కూడా ప్రమోషన్స్ ఇవ్వాలి. ప్రతి ప్రాథమిక పాఠశాలలో పి.యస్ హెచ్ఎం పోస్టులను భర్తీ చేయాలి. స్కావెంజర్ లను నియమించాలి. ఎస్జీటీ ఉపాధ్యాయులకు బదిలీలు మ్యాన్వల్ పద్ధతి లో ఆఫ్లైన్ లో జరపాలి.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎస్జిటి ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలి.ఇప్పటివరకు ప్రమోషన్ రాకుండా 12 సంవత్సరాల స్కేల్ తీసుకున్న ప్రతి ఎస్బిటీకి స్కూల్ అసిస్టెంట్ హెూదాను కల్పించాలి.అలాగే విద్యకు పునాది,తొలిమెట్టు ప్రాథమిక విద్యే కాబట్టి ప్రాథమిక విద్య బలోపేతం కావాలంటే ప్రాథమిక ఉపాధ్యాయుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ని కోరారు. అనంతరం ఎస్జీటీ ఫోరం పక్షాన శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో



ఎస్జీటీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరందాసు రామదాసు, నల్లగోండ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రవూఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, జిల్లా కోశాధికారి కర్నాటి శరత్ బాబు, జిల్లా రాష్ట్ర బాధ్యులు ఉపేందర్, నరేందర్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

## ఎన్ టి ఆర్ కాలని లో ఉన్న సయ్యద్ అజ్మతుల్ల (పాషా భాయ్)

## సేవ రత్న జాతీయ అవార్డు గ్రహీతను కలసి శుభాకాంక్షలు తెలిపారు

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :17 దేవరకొండ పట్టణంలోని ఎన్ టి ఆర్ కాలనీ నివాసం ఉంటున్న అజ్మతుల్లా ( పాషా బాయ్) స్వగృహంకి వెళ్లి బక్రీద్ సందర్భంగా బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు దేశంలో ప్రపంచంలో ఇస్లాం సభ్యులందరూ ఈ పండుగను జరుపుకుంటున్నారు. కులాలకు మతాలకు అతీతంగా మతసామరస్యంతో మహమ్మద్ ప్రవక్త బోధనాలకు అనుగుణంగా ప్రపంచ శాంతి అన్ని మతాల సారాంశం ఒకటే అని చెప్పిన విధంగా ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరారు. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్, జాతీయ అవార్డు గ్రహీతలు చోల్లేటి భాస్కరాచారి, రాసమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెళ్ళ కృష్ణ చారి, రిపోర్టర్ పులిజాల గోవర్ధన్ పాల్గొన్నారు.

# కొత్త పింఛన్లు ఏవి.. పింఛన్ పెంపు ఏది

## ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రశ్నించిన ఎంపీటీసీ స్వరూప


జన సముద్రం న్యూస్ ,కోహెడ, జూన్ 17, కోహెడ ప్రసాదరావుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త పింఛన్లను మంజూరీ చేయడంతో పాటు పింఛన్ పెంపును అమలు చేస్తామని చెప్పి రోజులు గడుస్తున్నా ఆ ఓసే ఎత్తడం లేదని ఎంపీటీసీ ఖమ్మం స్వరూప వెంకటేశం విమర్శించారు. కోహెడ లో వారు సోమవారం విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం అవలంబించిన దాటవేత విధానాలే ఈ ప్రభుత్వం ప్రయనోస్తుందా లేక అర్హులైన వారందరికీ పింఛన్లు త్వరగా మంజూరు ఇస్తుందా తేటతెల్లం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు కోహెడ ఎంపీటీ సి ఖమ్మం స్వరూప-వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోహెడ మండల వ్యాప్తంగా అర్హులైన వితంతువులు, వృద్ధులు, వికలాంగులు,ఒంటరి మహిళలు, అనేక మంది పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకొని సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నవారికి గత ప్రభుత్వంలో నోచుకోకుండా నేటి కొత్త ప్రభుత్వంలోనైన పింఛన్ అందుతుందని భావించిన అర్హులైన దరఖాస్తు దారులకు ఇంకా ఎంతకాలం ఎదురుచూడలే తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడింది. కొత్త ప్రభుత్వం వచ్చి 7. నెలలు గడిచిన నేటికి కొత్త పింఛన్ మంజూరు విషయంలో నిర్ణయం తీసుకోకుండా పింఛన్ పెంచుతామని చెప్పిన పెంపు పెంచకుండా కాలయాపన చేయడం ఎందుకో ప్రజలకు స్పష్టం చేయవలసిన అవసరం



ఎంతైనా ఉందన్నారు ఇప్పటికైనా కొత్త పింఛన్లు మంజూరు చేయడంతో పాటుగా పెంచుతామని చెప్పిన పింఛన్ పెంపు త్వరగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు లేనిపక్షంలో ప్రజాఉద్యమలకు స్వీకారం చూడతామన్నారు.

# ప్రేమ జంట ఆత్మహత్య యత్నం

## బయ్యారం మండలం కోటగడ్డ గ్రామంలో ప్రియురాలు మృతి ప్రియుడు పరిస్థితి విషమం.



మహబూబాద్ జిల్లా బయ్యారం మండల ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 17

ఇద్దరు ప్రేమికులు ఆత్మహత్యాయత్నం మరణించిన ప్రియురాలు ప్రియుడు పరిస్థితి విషమం ఎంజిఎం తరలించిన బంధువులు అబ్బాయి మెందు రవీందర్ వయసు 24అమ్మాయి కొట్టెం రవళి వయసు 22 వీరిద్దరూ గత రెండు నెలల క్రితం ఇంట్లో నుంచి పారి పోయినారు బంధువులు గాలిస్తున్న తరుణంలో శ్రీకాకుళంలో గత నాలుగు రోజుల కిందట వారి ఆచూకీ తెలియడంతో ఇంటికి తీసుకువచ్చిన బంధువులు స్వగ్రామమైన బయ్యారంలో పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకునే తరుణంలో విడిపోతామనే భయంతో ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడడం జరిగింది దీనిలో భాగంగా రవళి ఉరివేసుకొని మరణించడం జరిగింది రవీందర్ బ్లేడుతో మెడ చేయి కట్ చేసుకోవడం జరిగింది అమ్మాయి ప్రాణాలు పోగా అబ్బాయిని ప్రస్తుతం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కి తరలించారు మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది

# ఆయా.... ఈద్గాలలో ఘనంగా నిర్వహించిన బక్రీద్ ప్రార్థనలు

జనసముద్రం వార్తలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా( ప్రతినిధి ) మేడ్చల్ జిల్లా, కాప్రా మండల స్థానిక జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో గల ఆయా.. ఈద్గా లలో బక్రీద్ ఈదుల్ జూహ ప్రార్థన లు ప్రశాంతంగా జరిగినాయి. ది: 17-06-2024 సోమవారం రోజున వెంకటేశ్వర కాలనీలోని పాత ఈద్గా లో ఇమామ్ ఎండి సాబేర్ మరియు ఎండి. ముజాహ్ద ఆలం, వికలాంగుల కాలనీలోని నయా ఈద్గా లో ముఫ్తీ జావేద్ మౌలానా మరియు సుల్తాన్ మౌలానా, అంబేద్కర్ నగర్ ఈద్గా లో హాఫిజ్ ఎండి. ముఫ్తీ సర్వర్ సాబ్ , మల్కారం ఈద్గాలో ఇమామ్ షైబాజ్ ఆలం, ఫరానగర్ ఈద్గా లో ఇమామ్ ఎండి సాబిర్, అరుంధతి నగర్ ఈద్గా లో ఇమామ్ మాషక్ హుక్ జమ, వైయస్సార్ నగర్ డంపింగ్ యాడ్ ఈద్గా లో హాఫిజ ఇమామ్ ముర్తుజా ఆలం సబ్,... సమక్షంలో ప్రార్థనలు జరిగాయి. ఈ పై కార్యక్రమంలో జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు ఎండి పాషామియా కార్యదర్శి కాలేష అల్లా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి మంచి జరిగేలా కరుణించాలని ప్రార్థించడం జరిగింది. హకీమ్ ఖాన్ సాబ్, షేక్ అహమద్, షేక్ షఫీ, ఎండి వహీద్, మౌలానా ఖాద్రి, మౌలానా, షేక్ ఇస్మాయిల్, షేక్ హబీబ్, టీ మస్తాన్, ఎండి యూసుఫ్ ఖాద్రి , ఉమర్ దరాస్, సయ్యద్ ముబషీర్ అలియాస్ అబ్బు, అఫ్జల్ ఖాన్, సయ్యద్, ఎండి మోహిత్,



ఎండి సోహెల్, సలావుద్దీన్, అఫ్జల్, అఖ్తర్, ఎండి. ఉమర్ షరీఫ్, ఎండి నూరుద్దీన్ అలియాస్ అక్రమ్, అహ్మద్ , R M P డాక్టర్ యూసుఫ్, ఎండి మోయిన్, ఎండి కలీం, ఎండి నూరుద్దీన్ ఫారూఖ్, ఎండి షాబుద్దీన్ అలియాస్ అబ్బు, ఎండి కరమ్ ఖాన్, హసన్, ఎండి జావీద్ తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమాన్ని ప్రశాంతంగా ముగిసినందుకు పూర్తి స్థాయిలో సహకరించిన పోలీస్ శాఖకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.



## ముష్టికుంట గ్రామంలో ఘనంగా బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, జూన్ 18:- మండలంలోని ముష్టికుంట గ్రామంలో కొత్త మజీద్ నందు బక్రీద్ (ఈదుల్ జోహా) పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక నవాజ్ (ప్రార్థన)లు నిర్వహించారు. ఈ బక్రీద్ నవాజ్ కు గ్రామంలోని ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ మౌలానా, ఇబ్రహీం, రఫీ, మదర్ సాహెబ్, రసూల్, జానీ, ఇబ్రహీం, ఇలియాస్, రంజాన్, మీరా సాబ్, నాగుల్ మీరా, రసూల్, నజీర్, లాల్ సాహెబ్, ఆదాం, అబ్దుల్, ఉస్మాన్, పాల్గొన్నారు.

# ఏఐకెఎంఎస్ మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి

జనసముద్రం న్యూస్ జులై 17 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే అఖిలభారత రైతుకులి సంఘం జిల్లా జనరల్ కౌన్సిలింగ్ జయప్రదం చేయాలని ఆ సంఘం బయ్యారం మండల అధ్యక్షుడు రామగిరి బిక్షం పిలుపునిచ్చారు. స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....అన్నపూర్ణగా కీర్తించబడే దేశంలో అడగడుగునా అవమానాలకు గురవుతున్నాడని,విత్తనాలు కొనే దగ్గర నుండి పంటను బజార్లో అమ్ముకొనే వరకు దగా చేయబడుతున్నాడని,విత్తనం కార్పోరేట్ల చేతిలో బంధి అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మార్కెట్ వ్యవస్థను కొద్దిమంది వ్యాపార దిగ్గజాలే శాసిస్తున్నారని,పంటకు గిట్టుబాటు ధరలేదని,మద్దతు ధరకు చట్టబద్దత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. భీమాసౌకర్యం కల్పించాలని, రుణప్రణాళిక రూపొందించి అమలుపరచాలని వారన్నారు.పాలకుల పుణ్యాన కునారి ల్లుతున్న వ్యవసాయ రంగాన్ని బ్రతికించటానికి రైతు మాత్రమే అష్టకష్టాలు పడుతు న్నాడని,పుట్టెడు అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు.భూమిపై వ్యాపారం చేసేవాడు కోట్లకు పడగలెత్తుతుంటే వ్యవసాయం చేసేవాడు పాతాళానికి జారిపోతున్నాడని వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం వీరభద్రం, బి రెడ్డి సంగన్న, వీరబోయిన ఐలయ్య, జరిపోతుల బుచ్చయ్య,నేతకాని రాకేష్, కొదుమూరి నాగేశ్వరరావు,రెడ్డి మల్ల విశ్వనాథం,నిడికొండ మహేష్,ఊకే శేషు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల శ్రేయస్సు కోసమే పోలీసులు అహర్నిశలు పని చేస్తారు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 17 పోలీస్ స్టేషన్ కు పుట్టెడు కష్టంతో న్యాయం చేయమని వచ్చిన వారికీ న్యాయం తో పాటు ప్రేమగా అక్కున చేర్చుకొని మేమున్నామంటూ ధైర్యం నింపి భరోసా కల్పించడం లో మహబూబాబాద్ జిల్లా పోలీసులు ముందుంటారు..అందుకు ఉదాహరణ ఈరోజు నర్సింహుళపేట పోలీస్ స్టేషన్ లో జగిరిన ఈ సంఘటన....శాంతి భద్రతలు పరిరక్షించి ప్రజలకు సేవ చేయడమే కాదు ప్రేమగా అక్కున చేర్చుకొని గాయపడిన శరీరానికి ప్రధమ చికిత్స చేయడం కూడా తెలుసు అని నిరూపించిన మహబూబాబాద్ జిల్లా నర్సింహుళపేట పోలీసు స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణ.జాటోత్ పూల్ సింగ్ %ం/శీ% బగ్న, 60 సంవత్సరాలు r/o వస్రం తండా గ్రామం, నర్సింహులపేట మండలం అనే వ్యక్తి తన పొలం హద్దు విషయం లో ఒక వ్యక్తితో గొడవ జరిగి కాలు కి గాయమై నర్సింహులపేట పోలీస్ స్టేషన్ కు న్యాయం చేయమని ఫిర్యాదు ఇవ్వడానికి రాగ....కాలుకి గాయం అయ్యి రక్తస్రవం అవుతున్నది గమనించిన హెడ్ కాన్స్టేబుల్ కృష్ణ పోలీస్ స్టేషన్ లో అందుబాటులో ఉన్న మెడికల్ కిట్ నుండి గయానికి కావాల్సినవి తీసి బాధితునికి వెంటనే ప్రధమ చికిత్స చేసి ఫిర్యాదు స్వీకరించి ధైర్యం చెప్పి హాస్పిటల్ కు పంపించడం జరిగింది...కృష్ణ చేసిన పనిని చూసి నర్సింహుళపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ఎస్.ఐ సత్తిష్ అభినందించారు.




# ప్రత్యేక డీడీ సమయంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఛేదించారు: ఒకే రోజులో 349 మంది నేరస్థులు పట్టుబడ్డారు




రంగారెడ్డి జిల్లా: శేరిలింగంపల్లి మండలం, జూన్ :17 (జనసముద్రం న్యూస్ రిపోర్టర్)సైబరాబాద్: ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్‌లో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సిటిపి ఒకే రోజు 349 మందికి పైగా మద్యం తాగి వాహనాలు నడుపుతూ, జూన్ 15, సాయంత్రం 6:30 నుండి అర్ధరాత్రి 2:00 గంటల వరకు., వివిధ ప్రాంతాలలో పట్టుకున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్,సిటిపి ప్రకారం, మాదాపూర్‌లో అత్యధిక నేరస్థులు ఉన్నారు, 74 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. డీయూఐ తనిఖీల్లో మొత్తం 253 ద్విచక్ర వాహనాలు, 16 మూడు చక్రాల వాహనాలు,74 నాలుగు చక్రాల వాహనాలు,6 భారీ వాహనాల డ్రైవర్లు పట్టుబడ్డారు,సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్, డిజోయెల్ డేవిస్, ఐపీఎస్, మాట్లాడుతూ,సైబరాబాద్‌లో రోడ్డు ప్రమాదాలు మరియు మరణాలకు మద్యం తాగి వాహనాలు నడపడం మరియు అనధికారిక డ్రైవింగ్ ప్రధాన కారణాలుగా ఉన్నాయి, మేము అలాంటి ఉల్లంఘనదారులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాము." మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్న నేపథ్యంలో పోలీసులు అలాంటి డ్రైవర్లపై కఠినంగా వ్యవహరించడం ప్రారంభించారని తెలిపారు,ముఖ్యంగా మద్యం మత్తులో ప్రాణాంతకమైన ప్రమాదాలకు కారణమైన వారిపై భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 304 పార్ట్ ప్రకారం హత్యా నేరం కాకుండా నేరపూరిత నరహత్య కింద అభియోగాలు మోపారు, దీని ఫలితంగా 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుంది,అదనంగా, మద్యం తాగి వాహనాలు నడిపేవారిని ఉద్దేశపూర్వకంగా అనుమతించే లేదా వారితో పాటు వెళ్లే వ్యక్తులు కూడా నేరాలకు సహకరించినందుకు విచారిస్తున్నారు.

# ప్రజావాణి నిర్వహించిన విద్యుత్ అధికారి సిఎండి వరుణ్‌రెడ్డి

ఎల్కతుర్తి జూన్ 17 జన సముద్రం న్యూస్ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ హన్మకొండ సర్కిల్, హన్మకొండ రూరల్ డివిజన్ పరిధిలోని ఎల్కతుర్తి సెక్టార్ కార్యాలయంలో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సంస్థ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే విద్యుత్ వినియోగ దారు లందరికి ఇంతటి బృహత్కరమైన కార్యక్రమాన్ని చేపట్టినందుకు సీఎండీ ని వినియో గదా రులు అభినందిం చారు. విద్యుత్ వినియోగదారులందరూ ఈ విద్యుత్ ప్రజావాణి కార్యక్ర మాన్ని సద్వినియోపరు చుకోగలరని కోరారు . విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం కొరకు టీజీ ఎన్పీడీసీఎల్ 16 సర్కిళ్ల పరిధిలోని అన్ని ముఖ్య కార్యాలయాల్లో అనగా సర్కిల్ ఆఫీస్, డివిజన్ ఆఫీస్ , ఈఆర్వో , సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్ లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు . డివిజన్ ఆఫీస్ , ఈఆర్వో, సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్ లలో "ప్రతి సోమవారం "ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు మరియు సర్కిల్ ఆఫీస్ లో అదే రోజు సమయం మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు . వినియోగదారులకు మరింత చేరువలో ఉద్యోగస్తులు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కార వేదికగా "విద్యుత్ ప్రజావాణి " అవుతుందని సీఎండీ పేర్కొన్నారు . సీఎండీ వెంట హన్మకొండ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కె . వెంకటరమణ , డి .ఈ (టెక్నికల్ )కె అనిల్ కుమార్ , ఏడిఈ పైడయ్య , ఏఈ లక్ష్మణ్ తదితరులు రైతులు నాయకులు పాల్గొన్నారు .





# త్యాగానికి ప్రతీక బక్రీద్



చౌడాపూర్ మండల ప్రతినిధి జూన్ 17/జనసముద్రం న్యూస్ :ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా నిర్వహించుకునే పండగల్లో మొదటిది ఈద్ ఉల్ ఫితర్(రంజాన్) రెండోది ఈద్ ఉల్ అజా(బక్రీద్) రంజాన్లో దైవాన్ని సంతుష్ట పర్చటానికి అత్యంత కఠిన ఉపవాసాలు చేయటంతో పాటు దానధర్మాలు ఎక్కువగా చేస్తారు.అందుకే దాన ధర్మాల నెలగా రంజాను భావిస్తారు. ఇక బక్రీద్ పండగను ప్రతి ఏడాది 'హిజ్రా' క్యాలెండర్ను అనుసరించి పన్నెండో నెల జిల్హాజ్ పదిన అత్యంత ఘనంగా నిర్వహిస్తారు.ఈ పండగను త్యాగాలకు గుర్తుగా చేసుకోవడం ఆనవాయితీ. అల్లాను సంతుష్ఠ పర్చటానికి, ఆయన మార్గంలో త్యాగాలను చేయాల్సిన పండగగా భావిస్తారు.బక్రీద్ పండగ రోజు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల అనంతరం జంతువులను త్యాగం చేయటంలో భాగంగా వాటిని కోసి మాంసాన్ని నిరుపేదలకు,బంధువులకు, ఇరుగుపొరుగు వారికి అందజేస్తారు.మనలో ఉన్న చెడును సైతం త్యాగం చేసి సజ్జనులుగా జీవించాలనేదే బక్రీద్ పండగ సందేశం. దైవాజ్ఞకు లోబడి ఆ అల్లాహ్కు విశ్వాసంగా ప్రతి ముస్లిం పరోపకార బుద్ధితో, శాంతియుత జీవితం గడుపుతూ సమాజ శ్రేయస్సు కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉండాలనే సందేశాన్ని ఈ పండగ తెలియజేస్తుంది. ముస్లింలంతా జిలాజ్ మాసంలో చంద్రమానం ప్రకారం పండగను ఘనంగా పవిత్రంగా నిర్వహిస్తారు.అత్యంత పవిత్రంగా భావించే 'హజ్' యాత్ర ఇదే నెలలో చేస్తారు. హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులు సైతం పవిత్ర స్థలమైన మక్కాలోనూ జంతువులను అక్కడే కొనుగోలు చేసి ఖుర్బానీ(త్యాగం) చేస్తారు.ఇస్లాం విశ్వాసాల ప్రకారం.. పూర్వం ప్రవక్త ఇబ్రాహిం అలైహిస్సలాం అల్లాహ్ అత్యంత విశ్వసనీయత కలిగి ఉండే వారు.ఆ అల్లా ఆయనకు పెట్టిన ఎన్నో కఠిన పరీక్షల్లో నెగ్గి విశ్వసనీయతను చాటుకున్నారు.ఈ నేపథ్యంలో ఆయనకు వచ్చిన ఒక కలలో అతనికి అత్యంత ఇష్టమైన దానిని త్యజించమని ప్రవక్త ఇబ్రాహిం అలైహిస్సలాంను దేవుడు ఆదేశిస్తాడు. ఆయనకు అత్యంత ప్రీతిపాత్రుడు ఒక్కగానొక్క కుమారుడు ఇస్మాయిల్ అలైహిస్సలాం.దైవాజ్ఞ శిరసావహించటానికి సంసిద్ధుడైన ఆయన తన కుమారుడు ఇస్మాయిల్ అలైహిస్సలాంను తోడ్కొని దైవాజ్ఞ నెరవేర్చటానికి ఉదయమే బయలు దేరుతాడు.దైవాజ్ఞ ప్రకారం తన కుమారుడిని అల్లా పేరిట ఖుర్బానీ (త్యాగం) చేయటానికి సిద్ధమవుతాడు.వాస్తవానికి అల్లా ఇబ్రాహింను అతని కొడుకును త్యాగం చేయమని కోరలేదు.అతనికిష్టమైనది మాత్రమే త్యజించమని ఆదేశిస్తాడు.కాని తనకు కొడుకే అత్యంత ప్రీతిపాత్రుడు కాబట్టి కుమారుడిని ఖుర్బానీ ఇవ్వటానికి సిద్ధపడతాడు. తన కుమారుడితో నిర్జన ప్రదేశానికి చేరుకున్నాక విషయాన్ని ఇస్మాయిల్ అలైహిస్సలాంకు వివరించగా దైవాజ్ఞ దిక్కరణ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని, తాను దైవాజ్ఞ ప్రకారం త్యాగం(ఖుర్బాన్) అవ్వటానికి సిద్ధంగా ఉన్నానంటాడు. కొడుకు మీద ఉన్న ప్రేమ దైవాజ్ఞ దిక్కరించేలా చేస్తుందేమోనన్న భయంతో ప్రవక్త ఇబ్రాహిం అలైహిస్సలాం తన కళ్లకు గంతలు కట్టుకొని ఖుర్బానీ కార్యం పూర్తి చేస్తాడు. అనంతరం కళ్ల గంతలు తొలగించి చూసేటప్పటికి తన కుమారుడు క్షేమంగా ఉండి, అతనుండాల్సిన స్థానంలో పొట్టేలను చూసి దేవుడు మరో సారి తన విశ్వసనీయత పరీక్షించటానికే ఇలా ఆదేశించాడని భావించి కృతజ్ఞతలు తెలుపుతాడు. అతడి త్యాగనిరతికి దైవం మెచ్చి కుమారుడిని క్షేమంగా అప్పగించాడని భావిస్తాడు. ఆ నాటి నుంచి ఏటా ఖుర్బానీ ఆనవాయితీ కొనసాగుతోంది. బక్రీద్ పండుగను పవిత్రంగా భావిస్తారు... మహమ్మద్ ఖాజా పాషా ఖుర్బానీ చేసిన జంతువు మాంసాన్ని మూడు భాగాలుగా విభజిస్తారు.ఒక భాగం మాత్రమే కుటుంబ సభ్యులు ఉంచుకుంటారు.మిగిలిన రెండు భాగాల్లో ఒకటి బంధుమిత్రులకు,మరొకటి నిరుపేదలకు పంపిణీ చేస్తేనే ఖుర్బానీ పరమార్థం పూర్తవుతుంది.విధిగా పంపిణీ చేస్తారు.జంతువుకు సంబంధించిన చర్మం ఆధ్యాత్మిక పాఠశాలలకు లేదా స్వచ్ఛంద సంస్థలకు అందజేస్తారు.వారు చర్మాన్ని విక్రయించి ఆ డబ్బును సామాజిక కార్యక్రమాలకుచర్మాన్ని విక్రయించి ఆ డబ్బును సామాజిక కార్యక్రమాలకు వినియోగిస్తుంటారు.ఖుర్బానీ మాంసాన్ని పవిత్రంగా భావిస్తారు. దైవ మార్గంలో నడవాలి... మహమ్మద్ ముబీన్.. త్యాగాలకు గుర్తుగా బక్రీద్ పండగ నిర్వహిస్తారు. త్యాగంతో పాటు మనలోని చెడును సైతం త్యజించాలి. అప్పుడే ఆ అల్లా సంతుష్టుడవుతాడు.అల్లా ఆజ్ఞను శిరసావహించిన వారమై దేవుడిపై విశ్వసనీయత చాటిన వారమవుతాం.దైవ మార్గంలో దేన్నైనా త్యాగం చేయటానికి సిద్ధంగా ఉండాలి.మతాలతో సంబంధం లేకుండా అన్ని మతాల వారు దేవుడి ఆజ్ఞను ధిక్కరించకుండా శాంతి, సామరస్యాలతో దైవ మార్గంలో జీవించాల్సిన అవసరం ఉంది. అప్పుడే వారు నమ్మిన దేవుడు సంతుష్టుడవుతాడు.



## టీజేయు జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలి:జిల్లా అధ్యక్షుడు షానూర్

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని స్థానిక ఎస్వీ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ముఖ్య నాయకులు సమావేశం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ మాట్లాడుతూ ఈ నెల 20 తారీఖున జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు,ప్రధాన కార్యదర్శి బింగి స్వామి,ఐ ఎఫ్ డబ్ల్యూ జే జాతీయ ఉపాధ్యక్షులు పెద్దపురం నరసింహ హాజరవుతారని తెలిపారు.వివిధ మండలాల,జిల్లాలోని ఉన్న జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబత్తిని మత్యాస్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న,జర్నలిస్టు గడ్డం సత్యనారాయణ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# గల్ఫ్ బాధితునికి ఆర్థిక సహాయం

జన్నారం జన సముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని బాదంపల్లి గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు గురిజాల రవి ఆరోగ్యం బాగాలేదని తెలుసుకున్న తోటి గల్ఫ్ మిత్రులు స్పందించి 21500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా గల్ఫ్ కార్మికుడు రవి మాట్లాడుతూ నాకు ఆర్థిక సాయం చేసేందుకు ముందుకొచ్చిన మిత్రులకు నా హృదయపూర్వక నమస్కారాలు వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు ఈ కార్యక్రమం లో గల్ఫ్ మిత్రులు తాటికొండ భోజరాం, దోమకొండ గంగాధర్ సిపిరిశెట్టి చందు, సీపిరిశెట్టి సత్తన్న, రేవెల్లి శ్రీనివాస్, గ్రామస్తులు మెరుగు సాయి, నిఖిల్, తదితరులు పాలుగోన్నారు.




## స్వచ్ఛందంగా గుడుంబా అమ్మకాలు జరపొద్దని అంటున్న నావలపాడు గ్రామస్తులు.

### కొట్టు కొట్టుతిరుగుతూ గుడుంబా అమ్మ కూడదని చెప్పిన మహిళలు



జనసముద్రం న్యూస్ జూలై 17 మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం నామలపాడు గ్రామంలో స్వచ్ఛందంగా గుడుంబా అమ్మకూడదని చెబుతున్న గ్రామ స్తులు మహిళలు ఊరిలో ఎవరైనా సారా అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారిని చట్టానికి పట్టించి కేసులు నమోదు చేపిస్తామని వార్నింగ్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున గుంపుగా తరలి వెళ్లి నాములపాడు గ్రామంలోని సారా దుకాణాలను బంద్ చేయడం జరిగింది సారా హెూల్సేల్ గా పోసే వారిని సార తో కనబడితే సారా క్యాన్లు పగలగొడతామని స్వచ్ఛందంగా సారా బంద్ చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



## విశ్వబ్రాహ్మణ నూతన కమిటీ ఏర్పాటు

తొర్రూర్ డివిజన్ జన సముద్రం న్యూస్ జూన్ – 17 తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామంలో విశ్వబ్రాహ్మణ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజకార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు ,ఆలయ అర్చ కులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. పూజా కార్యక్రమం అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఇందులో భాగంగా అధ్యక్షులు మోత్కూరి ఆంజనేయులు. ఉపాధ్యక్షులు పోలోజు యాకంతచారి. ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి నాగేష్ సహాయ కార్యదర్శి పబ్బోజు భరత్. కోశాధికారి పబ్బోజు ప్రవీణ్ శర్మకార్యవర్గ సభ్యులు పబ్బోజు ఆచారి శ్రీనివాస్ చారి రమేష్ రాజేష్ సదనందాచారి రజినీకాంత్ బ్రహ్మాచారి కమళకర చారి యాకంతా చారి రాము తదితరులు పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులను సన్మానించారు.



## ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్.

సోమవారం బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని నేడు చింతపల్లి మండల కేంద్రంతోపాటు గోడకొండ్ల (మాల్) నర్సర్లపల్లి కుర్మేడు కుర్మపల్లి తిదేడు మదనపురం గ్రామ లలో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులను కలిసి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ .ఈ సందర్భంగా స్వార్థం అసూయ, రాగద్వేషాలలో విడిచిపెట్టి మానవుల్లో త్యాగనిరాతిని వ్యాపింపచేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశమని అన్నారు.అన్ని గుణాల కన్నా దాణగునమే ఉత్తమమైనది బక్రీద్ ముఖ్య సారాంశం. హజ్రత్ ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.త్యాగగుణాన్ని ప్రబోధించే బక్రీద్ పండుగ స్ఫూర్తిగా సమైక్యతను,సమానత్వాన్ని ఎమ్మెల్యే పిలునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జాల నర్సింహా రెడ్డి, చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి కుర్మడ్ మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి పురస్కారాలకు ఎంపిక

కరీంనగర్(జనసముద్రం న్యూస్):వసుంధర విజ్ఞాన వికాస మండలి 31వార్షికోత్సవ సభ ఈనెల 26న మధ్యాహ్నం రెండు గంటలకు హైదరాబాద్ రవీంద్రభారతిలో జరగనుంది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఐటీ శాఖ మాత్యులు శ్రీధర్ బాబు విశిష్ట అతిధులుగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, చెన్నూరు శాస నసభ్యులు జి వివేక్ వెంకటస్వామి పాల్గొని వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను బహుకరిస్తారు. ... (విద్యా రంగం)డాక్టర్ రవికుమార్ నాగండ్ల.. (వ్యాపార రంగం)కోట కుమార్ కేకే క్యాపిటల్స్ అండ్ డెవలపర్స్ చైర్మన్.. (పోలీసు వృత్తి) కే.నారాయణ బాబు సబ్ ఇన్స్పెక్టర్, పసుల రవికుమార్ (ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్) డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య (సామాజిక సేవ రంగం) లలో అవార్డుకు ఎంపికయ్యారు.





## త్యాగానికి ప్రతీక - బక్రీద్ పండుగ ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లింలు

జనసముద్రం జూన్ 17: డిండి:-హజ్రత్ ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను సోమవారం నల్లగొండ జిల్లా డిండి మండలంలో ఘనంగా నిర్వహించారు.త్యాగ గుణాన్ని, అన్ని గుణాల కన్నా దాన గుణమే ఉత్తమమైనదని బక్రీద్ పండుగ ముఖ్య సారాంశమని మత పెద్దలు,మౌలానాలు ఈద్గాలలో ప్రబోధించారు.మండల కేంద్రంతో పాటుగా తవక్లాపూర్, రహమంతాపూర్,చెరుకుపల్లి, ఎర్రారం,దాసరి నెమలిపూర్ తదితర గ్రామాలలోని ముస్లిం సోదరులు ఈద్గాలలో పండుగను పురస్కరించుకొని ప్రత్యేక నమాజును చదివారు.ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పూర్వీకుల, పెద్దల సమాధుల వద్ద పూలను చల్లి వారిని స్మరించుకున్నారు. పలు రాజకీయ పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై రాజు సిబ్బందితో పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ ఉమర్,రహీం,ఖాదర్,సలీం, కలీం,ఖయ్యూమ్,పీర్ మహమ్మద్ జహంగీర్,బాబా,అలీ,అన్వర్, ఇస్మాయిల్, రషీద్,ఎండి నిరంజన్, షబ్బీర్,కరీం,రజాక్,మున్నా, ఫతేమహమ్మద్,నసీర్, జాఫర్,హఫీజ్, ఉస్మాన్,షకీల్, ,జుబేర్,యాసీన్,అబ్దుల్లా, రహమతుల్లా,ఘని,సద్దాం, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర, సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు : చిరుమామిళ్ళ మధుబాబు



జనసముద్రంన్యూస్, జూన్ 17, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల, దుర్గి. బక్రీద్ పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులకు టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ళ మధుబాబు సోమవారం బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని, ఈ పర్వదినాన మీ అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు విరజిల్లాలని కోరుతున్నాను అని అన్నారు .



## బ్రహ్మారెడ్డి కి అభినందనలు తెలిపిన కారంపూడి తండా టీడీపీ నాయకులు, కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, జూన్ 17, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మ రెడ్డి అత్యధిక మెజార్టీ సాధించిన సందర్భంగా కారంపూడి తండా టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి కారంపూడి తండా తరుపున సోమవారం అభినందనలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# బడికి వస్తా-బడికి తెస్తా తెలుగు ఉపాధ్యాయుడు పాణ్యం నారాయణ



రైల్వే కోడూరు నియోజకవర్గం జన సముద్రంన్యూస్,జూన్ 17 ఆంధ్రప్రదేశ్, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలంఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచనల మేరకు బడికి వస్తా కార్యక్రమంలో భాగంగా చిన్న ఓరం పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు పాణ్యం నారాయణ చిన్న ఓరంపాడు కాంప్లెక్స్ పరిధిలో ఉన్న చుట్టుపక్కల 1వ నెంబర్ కాలనీ 2వ నెంబర్ కాలనీ దిగువపల్లి ఐల రాజు పల్లి గొల్లపల్లి గ్రామాలలో ఆదివారం కూడా అంకితభావం తో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సుడిగాలి పర్యటన నిర్వహించారు గత మూడు రోజులు బడికి వస్తా కార్యక్రమం లో భాగంగా ఆదివారం సెలవు రోజులలో కూడా నిర్వహించారు ఈ సందర్భంగా పాణ్యం నారాయణ మాట్లాడుతూ చిన్నఓరంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో ఉన్న గ్రామాలలో పర్యటించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపాలని వివరించి 12 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించడం జరిగిందని సామాన్య మధ్య తరగతి ప్రజానీకం అంతా గమనించి ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి పాఠశాలలను అభివృద్ధి చెందేలా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉండడం విద్యార్థులకు హైస్కూలు విద్యను అభ్యసిస్తున్న వారికి హైస్కూల్ నుండి జూనియర్ కళాశాల చేరు విద్యార్థులకు తల్లి తండ్రి లేని పేద విద్యార్థులకు స్వయంగా బట్టలు కుట్టించడం కాస్మెటిక్ అందించటం 2000 సంవత్సరం నుండి 2024 వరకు ఎంతో మంది పేద విద్యార్థులకు వారి కుటుంబ అవసరాలకు వారి కుటుంబాలకు నిత్యవసర సరుకులు సైతం ఓబులవారిపల్లి మండలం డిఆర్పీగా ఓబులవారిపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న నారాయణ మధ్యతరగతి కుటుంబం నుండి ప్రభుత్వ పాఠశాలలోనూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ ప్రభుత్వ పీజీ కళాశాలలోనూ ఎంఏ, ఎం పిల్ ప్రభుత్వ విద్యను ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉపాధ్యాయులు గా 2000 సంవత్సరములో చేరానని అప్పటినుండి తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు ఉచితంగా బట్టలను ఉపాధ్యాయుడు జీతం నుండి అందిస్తూ వారి కుటుంబ పరిస్థితులను విచారించి ఎన్నో పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు తెలుగు ఉపాధ్యాయులు పాణ్యం నారాయణ ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తున్నాం విద్యార్థులకు వారి వంతు సహాయం వారు ఉన్నత విద్య అభ్యసించే వరకు విద్యాసామాగ్రిని ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఆ పిల్లల వివరాలను తెలుసుకొని వారికి అండగా నిలుస్తూ విద్యా సామాగ్రి నందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు భవిష్యత్ తరాలకు వెల్లడించారు

# ఆర్ సి ఎం ఎయిడెడ్ పోస్టుల అక్రమాలపై న్యాయ విచారణ చేపట్టాలి

### ఎయిడెడ్ పోస్టుల భర్తీలో నాలుగు కోట్ల కుంభకోణం..

### గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. ఎం.ఓబులేసు...





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 16 జనసముద్రం న్యూస్ఉమ్మడి కడప జిల్లా విద్యార్థి యువజన రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ. ఆర్ సి ఎం ఎయిడెడ్ పాఠశాల లలో గత 25 సంవత్సరాలుగా తక్కువ జీతాలతో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పోస్టింగ్స్ ఇవ్వకుండా బిషఫ్ గాలి బాలిరెడ్డి అన్యాయం చేస్తున్నారని బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. ఎం.ఓబులేసు, మాల మహానాడురాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపాక వినోద్ కుమార్ డిమాండ్ చేశారు కడప మరియాపురం చర్చి దగ్గర నుండి బిషప్ హౌస్ వరకు ర్యాలీ నిర్వహించి బిషప్ హౌస్ వద్ద ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఎయిడెడ్ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వచ్చిందని ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో కడప డయాసిస్ ఆర్ సి యం లో దాదాపు గత 20 సం"ల తరువాత ఎయిడెడ్ ఉద్యోగాల భర్తీకి గవర్నమెట్ నుండి అనుమతి వస్తుందని డయాసిస్ లోని పాఠశాలలకు దాదాపు మొత్తం 29 ఉద్యోగాలకు అనుమతి వచ్చిందన్నారు అందుల 15,-14 మొత్తం-29. అన్ ఎయిడెడ్ ఉపాధ్యాయులైన మేము సుమారుగా 23 సం నుండి కేవలం 600 రూపాయలనుండి 4000 వేలు చాలీ చాలని జీతంతో మన సంస్థలో ఎప్పటికైనా వస్తుందనే నమ్మకంతో గంపెడు ఆశతో, అంగవైకల్యమును లెక్క చేయక ఎన్నో కిలోమీటర్లు ప్రయాణించి సమస్తకోసం, మా జీవితాల కోసం పనిచేస్తూ వచ్చారన్నారు . ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది అంటే మా అదృష్టంగా భావించి ఇన్ని ఏండ్ల కష్టానికి ప్రతిఫలం దక్కుతుందని ఆశించాం అయితే బిషప్ గారు వారి ఆశలు నిరాశలుగా మార్చాలని ఆవేదన వ్యక్తం చేశారు సమస్త అభివృద్ధి కోసం ఎన్ని ఏండ్లు మాతో పెట్టి చాకిరి చేయించుకుని నిర్దాక్షిణ్యంగా వేరే వారికి పోస్టింగ్స్ కు లక్షల రూపాయలు ముడుపులు తీసుకుని పోస్టింగ్స్ వేస్తున్నారంటే అర్థం కాని అయోమయ పరిస్థితులలో ఉన్నారన్నారు సంస్థలలో పని చేయని రోస్టర్ పాయింట్స్ లో లేని కొత్త వ్యక్తుల నుండి ఒక్కొక్క పోస్ట్ కు 30 లక్షల నుండి 45 లక్షల వరకు మాకు రావలసిన ఉద్యోగాలను ఇప్పటికే 12 ఉద్యోగాలను అమ్ముతున్నట్లు, మరికొన్ని ఉద్యోగాలను కమిటీలో వున్న ఫాదర్స్ కుటుంబీకులకు, బందువులకు, బిషప్ గాలి బాలిరెడ్డి రెకమెండేసన్ కు, రెండవ బిషప్ డ్రైవర్ జార్జ్ రెకమెండేసన్ మరికొన్ని ఉద్యోగాలను ఇప్పటికే ఇవ్వటం జరుగుతున్న ఈ నేపథ్యంలో బాధిత ఉపాధ్యాయులకు చాలా ఆందోలనలకు, మానసిక క్షోభకు గురిచేస్తుంది ఉపాధ్యాయులకు జరగదానిది ఏది జరిగినా బిషప్ గారే బాధ్యత వహించాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బాధిత ఉపాధ్యాయులు కవిత, ప్రమీలారాణి, వెంకటసుబ్బయ్య, శేఖర్, ప్రమీల, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు



## ముస్లిం సోదర, సోదరీమణులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన "అన్నపూర్ణాదేవి ముక్కా వరలక్ష్మి వారు'

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 16 జనసముద్రం న్యూస్ రైల్వే కోడూరు టౌన్ లోని ముస్లిం మత పెద్ద సయ్యద్ బాబా సాహెబ్ ఆహ్వానం మేరకు విచ్చేసిన రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి అన్నపూర్ణాదేవి ముక్కా వరలక్ష్మి వారు ముస్లిమ్స్ సోదరా సోదరీమణులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేయడమైనది.. ఈ కార్యక్రమంలో సయ్యద్ సయ్యద్ మా భాష, సయ్యద్ రహీం, సయ్యద్ హబీబుల్లా, మండల ఉపాధ్యక్షుడు షేక్ కరిముల్లా, షేక్ జాకీర్, విజయ్ కుమార్ రెడ్డి, సిగమాల మల్లికార్జున రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి,ముక్కా రజనీకాంత్ రెడ్డి, ముద్ద గంగిరెడ్డి, సాలవ రమణ రాజు, పొలసాని కిరణ్ కుమార్, డాక్టర్ వేణు,గురు, ఆరవ నాని, పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి



జనసముద్రంన్యూస్, జూన్ 17, పల్నాడు జిల్లా, మాచర్ల. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి సోమవారం ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలి పారు. ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే రంజాన్ తర్వాత పండుగ బక్రీద్ అన్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన బక్రీద్ పండుగను ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.



## వరుస కరెంట్ కోతలతో ఇబ్బంది పడుతున్నా జ్ఞానపురం ప్రజలు

జనసముద్రం న్యూస్, జ్ఞానపురం,విశాఖపట్నం,జూన్17,

గత 2రోజులుగా వరుస కరెంట్ కోతలతో తామంతా చాల ఇబ్బందులు పడుతున్నామని జ్ఞానపుర ప్రాంతానికి చెందిన ప్రజలు చెబుతున్నారు,,ముఖ్యం గా వృద్దులు,చిన్న పిల్లలు,పేషంట్లు ఒక ప్రక్క కరెంట్ కోతతో మరొక ప్రక్క త్రీవ్రమైన ఎండ వేడివలన ఉక్క బోతతో చాలా ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు,,15వ తారీఖు మధ్యహ్నం నుంచి వరుసగా కరెంట్ పోతుందని ఇలా కరెంట్ రావడం మరల వెంటనే కరెంట్ పోవడం జరుగుతుందని చెబుతున్నారు,,ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి కరెంట్ కోతలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు,,



## విద్యుత్ హెవీ మెయిన్ లైన్ తగిలి బొప్పాయి లారీ దగ్ధం



రైల్వే కోడూరు జనసముద్రం జూన్ 17ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఆర్టికల్చర్ యూనివర్సిటీ అనంత రాజంపేట గ్రామము నుండి సమీపంలో ఉన్న స్టీల్ ఫ్యాక్టరీ ఫ్యాక్టరీ కి వెళ్లే దారిలో బొప్పాయి లోడుతో వెళుతున్న లారీ ఐ పవర్ విద్యుత్ మెయిల్ లైన్ తగిలి పూర్తిగా కాలిపోయింది లారీలో ఓ మహిళ ఉన్నట్లు సమాచారం స్థానికులు గమనించి అగ్నిమాపక సిబ్బందికి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకున్నారు సంఘటన స్థలానికి సంబంధిత పోలీసులు చేరుకున్నారు ఇంకా మరికొన్ని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



### మాధవరం పోడు కోలాట గజ పూజ కార్యక్రమంలో పాల్గొన్న "ముక్కా వారి ఫ్యామిలీ"

#### పిల్లలతో సరదాగా కోలాటం వేసిన "అన్నపూర్ణాదేవి వరలక్ష్మి వారు"

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 16 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో మాధవరం పోడు గ్రామంలోని కోలాట గజ పూజ కార్యక్రమానికి గూడూరు సుబ్రమణ్యం రాజు... మరియు గ్రామస్తులు ఆహ్వానం థమేరకు విచ్చేసినటువంటి రైల్వే కోడూర్ టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి వారి సతీమణి అన్నపూర్ణాదేవి వరలక్ష్మి వారు మరియు వేణుగోపాల్ రెడ్డి పాల్గొనడం జరిగినది. ఈ గజ పూజ అంగరంగ వైభవంగా కనువిందుగా పిల్లలు పెద్దలు భజన వేస్తుంటే వందల సంఖ్యలో భక్తులు మరియు గ్రామ ప్రజలు బయట గ్రామాల నుంచి కూడా చాలామంది చూడటానికి రావడం విశేషం.. కనుమరిగై పోతున్న పాత సంప్రదాయాల్ని మన్యక తీసుకొస్తూన గజ పూజ కోలాటం చూస్తూ ఉంటే ఆ సాంప్రదాయ కట్టుబాటు మరియు చిన్న పిల్లలకు కూడా మన సాంప్రదాయం మన సంస్కృతిని ప్రజలకు కళ్ళకు కట్టినట్లుగా చూపిస్తూ కోలాటం వేస్తూ ఉంటే కనులకు వింపుగా మనసుకు ఆహ్లాదకరంగా ఉంది అంటూ ముక్కా వారి ఫ్యామిలీ చెప్పుకొచ్చారు..

## ఏఐతో మరింత అందంగా: రిలయన్స్

రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌లో భాగంగా ఉన్న టీరా బ్యూటీకేర్ కృత్రిమ మేధను వాడుతున్నట్లు కంపెనీ మార్కెటింగ్ హెడ్ తేజస్ కపాడియా తెలిపారు. తమ కస్టమర్లను మరింత అందంగా మార్చేందుకు కంపెనీ కొత్త టెక్నాలజీని పరిచయం చేసిందని చెప్పారు. ఈ సందర్భంగా కపాడియా మాట్లాడుతూ..'ఆర్ఐఎల్ కొత్త వెంచర్ తిరా బ్యూటీ సెక్టార్‌లో వినియోగదారులకు సేవలందిస్తోంది. ఈ రంగంలో ఇప్పటికే ఉన్న పోటీదారులకంటే ప్రత్యేకంగా కస్టమర్లను ఆకర్షించేందుకు టెక్నాలజీను వాడుతున్నాం. వినియోగదారుల స్కిన్‌టోన్‌ను ఫొటోతీసి వారికి కావాల్సిన బ్యూటీ ప్రొడక్ట్‌లను సిఫార్సు చేసేలా ఏఐను ఏర్పాటుచేశాం. ఇందులో స్కిన్‌ఎనలైజర్ టెక్నాలజీ ఉపయోగించాం. దీని సహాయంతో తమకు ఇష్టమైన ఉత్పత్తులను కొనుగోలు చేసుకోవచ్చు. కంపెనీ వెబ్‌సైట్‌లో మేకప్, చర్మ సంరక్షణ పాఠాలను కూడా అందిస్తున్నాం' అని చెప్పారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపారాల్లో బ్యూటీ సెక్టార్ ఒకటి. ఇందులో రిలయన్స్ వంటి దిగ్గజ కంపెనీ ప్రవేశించడంతో చాలా కంపెనీల ఉత్పత్తులపై ప్రభావంపడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖేశ్‌అంబానీ కుమార్తె ఇషా నేతృత్వంలోని టీరా కంపెనీ ఇప్పటికే స్కిన్‌కేర్ బ్రాండ్ కికో మిలానో, ఎల్‌బీఎంహెచ్ గ్రూప్‌నకు చెందిన బ్యూటీ రిటైలర్ సెఫోరాను కొనుగోలు చేసింది. ఈ కంపెనీ రాకతో ఇప్పటికే మార్కెట్‌లో ఉన్న టాటా గ్రూప్‌నకు చెందిన పాలెట్, నైకా వంటి బ్రాండ్‌లపై ప్రభావం ఉండనుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. భారత్‌లో ఈ బిజినెస్‌కు భవిష్యత్తులో ఆశించిన మార్కెట్ ఉంటుందని కంపెనీలు భావిస్తున్నాయి. అంతర్జాతీయ బ్రాండ్లు కూడా దేశంలోకి ప్రవేశిస్తున్నాయి. 2023లో జపాన్‌కు చెందిన షిసిడో యాజమాన్యంలోని 'నార్స్ కాస్మెటిక్' షాపర్స్ స్టాప్ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఏడాది పాప్‌స్టార్ రిహన్న తన కాస్మెటిక్స్ కంపెనీ ఫెంటీ బ్యూటీ ఉత్పత్తులను నైకాతో కలిసి భారత్‌లో ప్రవేశపెట్టారు.

# బంగారుకొండను పేరుస్తున్న ఆర్‌బీఐ..!




భారతీయ రిజర్వ్ బ్యాంక్ 2024 జనవరి-ఏప్రిల్ మధ్యకాలంలో 24 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. 2023 ఏడాదిలో చేసిన మొత్తం కొనుగోళ్లు 16 టన్నుల కంటే ఇది చాలాఎక్కువ. ఏప్రిల్ 26, 2024 నాటికి ఆర్‌బీఐ వద్ద విదేశీ మారక నిల్వల్లో భాగంగా 827.69 టన్నుల బంగారం ఉన్నట్లు ఆర్‌బీఐ నివేదించింది. 2023 డిసెంబర్ చివరి నాటికి అది 803.6 టన్నులుగా ఉంది. ఇండియా మొత్తం విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటా డిసెంబర్ 2023 చివరి నాటికి 7.75 శాతంగా ఉందని ఆర్‌బీఐ చెప్పింది. అది ఏప్రిల్ 2024 చివరి నాటికి 8.7 శాతానికి పెరిగింది. ఇటీవల గోల్డ్‌రేటు పెరగడంతో రిజర్వ్ బంగారం విలువ అధికమైంది. అభివృద్ధి చెందుతున్న దేశాల సెంట్రల్ బ్యాంకుల మాదిరిగానే కరెన్సీ అస్థిరతను కట్టడి చేసేందుకు ఆర్‌బీఐ పసిడి నిల్వలను పెంచుకున్నట్లు తెలిపింది.'పెరుగుతున్న అంతర్జాతీయ అనిశ్చితులు, భౌగోళిక అస్థిరతల వల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠపరుచుకోవాలని భావిస్తున్నాయి. దాంతో సెంట్రల్ బ్యాంకులు తమ వద్ద ఉన్న క్యాష్ రిజర్వ్‌లను వివిధ మార్గాల్లో నిల్వచేస్తున్నాయి. అందులో ప్రధానంగా బంగారంవైపు మొగ్గు చూపుతున్నాయి. 2024 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్‌బ్యాంక్‌లు 290 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేశాయి. మొత్తం ప్రపంచ పసిడి డిమాండ్‌లో నాలుగింట ఒక వంతు వాటా ఈ బ్యాంకుల వద్దే ఉంది. ఏదైనా అనిశ్చితి ఎదురైతే దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడేది బంగారమేనని అన్ని దేశాలు విశ్వసిస్తున్నాయి' అని ఆర్‌బీఐ ఆర్థికవేత్తలు నెలవారీ బులెటిన్‌లో ప్రచురించారు. భారత్‌లో బంగారాన్ని ప్రధానంగా వినియోగిస్తున్నప్పటికీ ఆర్‌బీఐ చాలాకాలంపాటు పసిడి నిల్వలను భారీగా కూడబెట్టలేకపోయింది. 1991లో విదేశీ మారకద్రవ్య సంక్షోభం సమయంలో బంగారం నిల్వల్లో చాలాభాగం తాకట్టుపెట్టి ఆర్‌బీఐ విమర్శలు ఎదుర్కొంది. అప్పటినుంచి క్రమంగా బంగారం రిజర్వ్‌లను పెంచుకుంటోంది. కరోనా తర్వాత 2022లో పసిడి కొనుగోలుపై దూకుడుగా వ్యవహరించింది. జనవరి 2024 నుంచి కొనుగోలు కార్యకలాపాలను మరింత పెంచింది.

## రూ. 2,599 కోట్లు వడ్డీతో సహా 15 రోజుల్లో కట్టాలి




నష్టాల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న అనిల్ అంబానీ నేతృత్వంలోని కంపెనీకి అనుకోని ఎదురు దెబ్బ తగిలింది. రూ.2,599 కోట్ల భారీ మొత్తాన్ని రీఫండ్ చేయాలని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (%ణవీ=జ%) నుంచి తుది నోటీసు అందింది. ఎన్‌డీటీవీ ప్రాఫిట్ నివేదిక ప్రకారం.. రూ. 2,599 కోట్లను ఎస్‌బీఐ ప్రైమ్ లెండింగ్ రేటుపై అదనంగా 2 శాతం చొప్పున వడ్డీతో పాటు 15 రోజులలోపు తిరిగి చెల్లించాలని కోరుతూ రిలయన్స్ ఇన్‌ఫ్రాకు చెందిన ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్ (%ణూవీజూూ%)కి డీఎంఆర్‌సీ నోటీసు జారీ చేసింది. చెల్లించడంలో విఫలమైతే కోర్టు ధిక్కార కేసును ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది.

**ఇదీ నేపథ్యం..**

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ నుంచి సెక్టార్ 21 ద్వారక వరకు నడిచే ఎయిర్‌పోర్ట్ మెట్రో ఎక్స్‌ప్రెస్ లైన్ రూపకల్పన, నిర్వహణ కోసం ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్, అనిల్ అంబానీకి చెందిన డీఏఎంఈపీఎల్ మధ్య ఒప్పందం జరిగింది. అయితే తాము గుర్తించిన కొన్ని నిర్మాణ లోపాలను డీఎంఆర్‌సీ పరిష్కరించలేదని ఆరోపిస్తూ 2012లో డీఏఎంఈపీఎల్ ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. దీనికి సంబంధించి కంపెనీ తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ 2017లో ఆర్బిట్రల్ ట్రిబ్యునల్ రూ. 2,950 కోట్లు వడ్డీతో సహా డీఏఎంఈపీఎల్‌కి చెల్లించాలని ని ఆదేశించింది. దీంతో డీఎంఆర్‌సీ రూ. 2,599 కోట్లను యాక్సిస్ బ్యాంక్ వద్ద ఎస్క్రో ఖాతాలో జమ చేసింది. ఇప్పుడు సుప్రీం కోర్టు తీర్పు తమకు అనుకూలంగా రావడంతో తాము డిపాజిట్ చేసిన రూ. 2,599 కోట్ల మొత్తాన్ని తిరిగి చెల్లించాలని అనిల్ అంబానీ సంస్థకు 15 రోజుల సమయం ఇచ్చింది.

## యూజర్ ప్రశ్న.. మస్క్ సమాధానం: ట్వీట్స్ వైరల్



బిలినీయర్, టెస్లా సీఈఓ 'ఇలాన్ మస్క్' ఇటీవల ఎక్స్(ట్విటర్)లో ఓ యూజర్ ట్వీట్‌కు రిప్లై ఇచ్చారు. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎక్స్ఏఎన్ బార్న్బడేల్ అనే యూజర్ ట్విటర్‌లో వచ్చిన మార్పులు గురించి, చాలా రోజుల నుంచి ఎదుర్కొంటున్న సమస్యలను గురించి వివరించారు. "ఐ లవ్ ట్విటర్ అంటూ.. ఇప్పటివరకు ఇందులో చెత్త ఫీచర్ ఏమిటంటే, నేను యాప్‌ని ఓపెన్ చేసిన ప్రతిసారీ ఆసక్తికరంగా అనిపించే ట్వీట్‌ని చూస్తాను, ఆపై ఫీడ్ రిఫ్రెష్ అవుతుంది. దాన్ని మళ్ళీ కనుగొనలేకపోతున్నాను" అని పేర్కొన్నారు. ఈ సమస్య ఎంతోమందికి ఎదురైంది. ఇది సరైనదేనా అంటూ ప్రశ్నించారు. యూజర్ ప్రశ్నకు మస్క్ రిప్లై ఇస్తూ.. అవును, మేము దీన్ని సరి చేస్తున్నాము, కాబట్టి మీరు ఆసక్తికరమైన పోస్ట్‌లను చూడటానికి వెనుకకు స్క్రోల్ చేయవచ్చు" అని ట్వీట్ చేశారు. తన ప్రశ్నకు రిప్లై ఇచ్చిన ఇలాన్ మస్క్‌కు.. బార్న్బడేల్ కృత్ఞతలు తెలిపారు. ఈ చర్చ మొత్తం సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నెటిజన్లు తమదైన రీతిలో కామెంట్స్ చేస్తున్నారు.

## మొదటిసారి భారత్‌కు రానున్న యూకే కంపెనీ.. తగ్గనున్న ఈ కార్ల ధరలు




యూకే వాహన తయారీ సంస్థ 'ల్యాండ్ రోవర్' మొదటిసారి భారతదేశంలో తన కార్లను ఉత్పత్తి చేయనున్నట్లు ప్రకటించింది. ఇండియన్ మార్కెట్లో బ్రాండ్ కార్లకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ల్యాండ్ రోవర్ భారతదేశంలో రేంజ్ రోవర్, రేంజ్ రోవర్ స్పోర్ట్ మోడళ్ల తయారీని ప్రారంభించనుంది. కంపెనీ యూకే వెలుపల తన వాహనాలను ఉత్పత్తి చేయడం ఇదే మొదటిసారి. భారతదేశం బ్రాండ్‌కు కీలకమైన మార్కెట్ కావడంతోనే సంస్థ ఈ డెసిషన్ తీసుకుంది. రేంజ్ రోవర్, రేంజ్ రోవర్ స్పోర్ట్ కోసం ఒక కొత్త అసెంబ్లింగ్ లైన్ మహారాష్ట్రలోని పూణేలోని టాటా మోటార్స్ తయారీ కేంద్రంలో ఏర్పాటు కానుంది. ఈ ప్లాంట్‌లో ఏటా రెండు షిఫ్టులలో 10,000 యూనిట్ల కార్లను ఉత్పత్తి చేయనున్నట్లు సమాచారం.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో రేంజ్ రోవర్ రిటైల్ అమ్మకాలు 160 శాతం పెరిగాయి. అంటే భారతీయులు రేంజ్ రోవర్ కార్లను కొనుగోలు చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. కంపెనీకి భారత్ ఒక ప్రధానమైన మార్కెట్ అని రేంజ్ రోవర్ మేనేజింగ్ డైరెక్టర్ గెరాల్డిన్ ఇంఘమ్ పేర్కొన్నారు. భారతదేశంలో రేంజ్ రోవర్, రేంజ్ రోవర్ స్పోర్ట్ కార్లు స్థానికంగా తయారైన తరువాత ధరలు కూడా తగ్గే అవకాశం ఉందని పలువురు నిపుణులు భావిస్తున్నారు. ఇవి రెండూ పెట్రోల్, డీజిల్ ఇంజిన్ ఆప్షన్లలో లభించే అవకాశం ఉంది.

## హమ్మయ్య.. ఇన్ఫోసిస్‌లో ఆ ముప్పు లేదు!




టెక్ పరిశ్రమలో ఎటు చూసినా జనరేటివ్ ఏఐ ప్రభంజనం.. అంతటా లేఆఫ్‌ల భయంతో ఐటీ ఉద్యోగులు హడలెత్తిపోతున్నారు. అయితే ఇన్ఫోసిస్‌లో మాత్రం ఆ ముప్పు లేదంటున్నారు సంస్థ సీఈవో సలీల్ పరేఖ్. జెన్ఏఐ కారణంగా పరిశ్రమలోని ఇతరుల మాదిరిగా తాము ఉద్యోగాలను తగ్గించబోమని సీఎన్‌బీసీ-టీవీ18 ఇంటర్వ్యూలో చెప్పారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ విస్తృతితో ఇన్ఫోసిస్ ఉద్యోగులను తొలగిస్తోందా అన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. "లేదు, మేము అలా చేయడం లేదు. నిజానికి ఇండస్ట్రీలో ఇతరులు అలా చేశారు. ఆ విధానం సరికాదని మేం చాలా స్పష్టంగా చెప్పాం' అని పేర్కొన్నారు. పెద్ద సంస్థలకు అన్ని సాంకేతికతలు కలిసి వస్తాయనేది తన అభిప్రాయమని ఆయన వివరించారు. వచ్చే కొన్నేళ్లలో కృత్రిమ మేధ (ఏఐ)లో నిపుణులుగా ఎదిగే వారు మరింత మంది తమతో చేరుతారని, ప్రపంచంలోని పెద్ద సంస్థలకు సేవలు అందిస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో క్లయింట్ల పరంగా, ఉద్యోగుల సంఖ్య పరంగా మరింత విస్తరిస్తామని పరేఖ్ తెలిపారు.

**మరి నియామకాలు?**

లేఆఫ్‌ల విషయాన్ని పక్కన పెడితే 2025 ఆర్థిక సంవత్సరంలో ఇన్ఫోసిస్‌లో నియామకాల పరిస్థితి ఎలా ఉండనుంది అన్నదానిపై తన దృక్పథాన్ని పరేఖ్ తెలియజేశారు. ఆర్థిక వాతావరణం మెరుగుపడటం, డిజిటల్ పరివర్తనపై వ్యయం పెరగడం జరిగితే నియామకాలు మళ్లీ ఊపందుకుంటాయని చెప్పారు. అయితే నియామకాలపై ఎటువంటి వార్షిక లక్ష్యం లేకపోయినా ఆర్థిక వాతావరణం ఆధారంగా నియామకాలు చేపడతామని వివరించారు.